


6న విఆర్ హైస్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమవుతున్న వి ఆర్ హైస్కూల్ ను జులై 6న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్ తో కలిసి వి ఆర్ హై స్కూల్‌ను మంత్రి నారాయణ పరిశీలించారు. విఆర్‌సి పాఠశాలలో ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయులకు బోధన అంశాలు పిల్లల సంరక్షణపై వారికి దిశా నిర్దేశం చేశారు. విఆర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్రావు ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు



సాగుదారులకు నష్టపరిహారం అందజేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్


సాగుదారులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-దగదర్తి

విమానాశ్రయ కోసం కేటాయించిన భూముల్లో ఇప్పటి వరకూ సాగు చేసుకునే సాగు దారులకు నష్ట పరిహారం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన దామవరంలోని అరుంధతీవాడ వాడ సాగుబడిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగుబడిదారులు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. తమకు పరిహారం అదే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం దగదర్తి లోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో మూలం రమేష్ మాట్లాడారు. దామవరంలో విమానాశ్రయం కోసం ప్రభుత్వం 1371.75 సెంట్లు భూమిని సేకరించిందన్నారు. వీటిలో ఫస్ట్ విడత 700 ఎకరాలను సేకరించి వాటిలో కొంతమందికి మాత్రమే పరిహారం అందించారని మిగిలిన కొంత మందికి నష్ట పరిహారం అందించలేదని తెలిపారు. భూమి లేని నిరుపేదలైన అరుంధతీయవాడలో సుమారు 15 ఏళ్ల నుంచి సర్వే నెంబర్ 1/1 లో జామల చెట్లు ఏసుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారని వారు తెలిపారు. రెండుసార్లు జామాయిల్ కట్టిని నరికి అమ్ముకున్నారన్నారు. ఇటీవల సర్వే నెంబర్ 1/1 సంబంధించి రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు. నష్టపరిహారం సాగుబ డుదారులకు ఇవ్వాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. విమానాశ్రయం రావడంతో జిల్లా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. విమానాశ్రయాన్ని అడ్డుకోవడం లేదని తెలిపారు.అయితే భూములు కోల్పోయిన సాగుపడుదారులకు నష్ట పరిహారం మాత్రం అందించాలన్నారు. కరేడు ప్రాంతంలో కూడా ప్రభుత్వం 1340 ఎకరాలను భూములను సేకరించిందన్నారు. ఆ భూములు ఎస్టీ , ఎస్సీ వాళ్ల సాగు చేసుకుంటున్నారని తెలిపారు. అక్కడున్న ప్రజలు ఈ భూములు ప్రభుత్వానికి ఇస్తే తమకు ఎటువంటి ఆధారం లేదని వాపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు న్యాయం చేశాకే ముందుకెళ్లాలన్నారు .సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సాగు చేసుకుంటున్నా సాగుపడుదారులకు నాలుగింతల నష్టపరిహారం అందించాలని భూసేకరణ చట్టం చెబుతుందన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపసాని రమేష్, సిఐటియు నాయకులు వంటేరు సుధాకర్, మంద మహేష్, దామవరం శాఖ కార్యదర్శి ఎస్‌కె కాలేషా, నారాయణపురం శాఖ కార్యదర్శి చల్లా మాలాద్రి, అనంతపురం శాఖ కార్యదర్శి పెరికల మాలాద్రి, మండల రైతు సంఘం అధ్యక్షులు గొల్లపల్లి వెంకటరమణయ్య, గోపసాని మధు, మురికం సీనయ్య, సాగుపడుదారులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



గోడౌన్‌లో తనిఖీ

ప్రజాశక్తి -నెల్లూరు

ఈవిఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు, వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. వఅశ్రీ టబస్త్రఓ ఆర్డీ అనూష, ఎ నిర్మలానంద బాబా, తహశీల్దార్ షఫీ మాలిక్ , ఎలక్షన్ సూపరిం టెండెంట్ అశోక్ వర్ధన్, టిడిపి ప్రతినిధులు రసూల్, ఊరందూరు సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రతినిధి బాల సుధాకర్, వైసీపీ నుంచి మురళీధర్ రెడ్డి, బీఎస్పీ ప్రతినిధి శ్రీరామ్ ఉన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : డిప్యూటీ డిఇఒ ఎస్. నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఆయన తోటపల్లి గూడూరు మండలం, కోడూరు పంచాయతీ చెన్నపల్లి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోటపల్లిగూ డూరు ఎంఆర్‌సిలను తనిఖీ చేశారు. వివిధ అంశాలకు సంబంధించి పలు రికార్డులను డిఇఒ పరిశీలిం చారు..మండల విద్యాశాఖ అధికారి స న్నపురెడ్డి వేణు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విఆర్‌ఎలకు కనీస వేతనం అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, నామి నీ లుగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఏలుగా గుర్తించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (విఆర్‌ఎ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్‌సి నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ వద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శికె అజయ్‌కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అతి తక్కువ వేతనాలతో విఆర్‌ఎలు పని చేస్తున్నారన్నారు. . వీరందరూ కూడా దళితులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాలకు చెందిన వారేనన్నారు. దాదాపు ఎనిమిది సంవత్సరాల నుండి వీరికి ఒక్క రూపాయి వేతనం పెరగలేదన్నారు. అనంతరం కలెక్టరేట్ ఎఒకు వినతిపత్రం అందజేశారు. విఆర్‌ఎల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. లచ్చయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుర్గయ్య, భాస్కర్, సుబ్బయ్య, అంకయ్య, అమీర్, ఓబులేసు, షమీం, శీను, రాకేష్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విఆర్‌ఎలు

భూసేకరణ ప్రక్రియ వేగవంతం

ప్రజాశక్తి -నెల్లూరు

అభివృద్ధి పనులకు అవసరమైన భూములు కేటాయింపులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో అధికారులతో ల్యాండ్ ఎక్విజేషన్ పై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పలు రైల్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. నడికుడి- శ్రీకాళహస్తి, బుచ్చిరెడ్డిపాలెం దగదర్తి రోడ్డు , గెలకపాడు వీరాయపాలెం వాటర్ పైపులు లేని సంబంధించి భూసేకరణ ఈ విధంగా విరువూరు గ్రామంలో వాటర్ పైపులులకు సంబంధించి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. రామాయంపట్నం పోర్టు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు అవసరమైన భూమి వివరాలు పై సమీక్షించారు. బద్వేలు - నెల్లూరు ఫేజ్-1 మరియు ఫేజ్-2 సంబంధించి భూ సేకరణ పనులపై వివరాలు అడిగి తెలుసుకొని పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కష్ణపట్నం పోర్టు ఫేజ్- 3, వివిధ అటివి అనుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్, కందుకూరు సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులు. ఉన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

సముద్రపు ఉత్పత్తుల ఎగుమతులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలో సముద్ర ఉత్పత్తులను(మెరైన్ ఫుడ్స్) ఎగుమతులకు ప్రోత్సహించే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఓఆనంద్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ డెస్క్ పోర్టల్ విధానాల్లో మొత్తం 973 అప్లికేషన్ రాగా 856 దరఖాస్తులను అనుమతించినట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మారుతి ప్రసాద్ ఏపీఐఐసీ అధికారి శివకుమార్, రెవెన్యూ డివిజన్ అధికారులు, కందుకూరి సబ్ కలెక్టర్ ఉన్నారు.

3న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాక

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జులై 3న నెల్లూరు జిల్లా పర్యటనకు వస్తున్నారని వైసిపి నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వైసిపి నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ పర్యటనను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలో లేఔట్ లు, నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వై ఓ నందన్ తెలిపారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూలాపేట, ఖుద్దూస్ నగర్, సవరాల వీధి, మినీ బైపాస్, ఏ.ఎమ్.ఆర్ లేఅవుట్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ గురువారం పర్యటించారు. పలు భవనాలకు ఉన్న అనుమతులు, నిర్మాణ పరిధిని కమిషనర్ కొలతలు వేయించి పోల్చి చూశారు.నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



'ఉపాధి'ని నిర్వీర్యం చేయొద్దు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని నేకునాంపురం గ్రామంలోని ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న చెరువు పూడిక తీత పనులను సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పరిశీలించారు. పేదలకు ఎంతగానో ఆసరాగా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.ఆ చట్టాన్ని బలోపేతం చేసి పేదలను మరింతగా ఆదుకోవాలన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ పోకూరి. మాల్యాద్రి తోపాటు, ఉపాధి మేట్లు కూలీలు. నాగులు,మద్దాల.అక్కులు, వలేటి.ధనలక్ష్మి,మద్దిరాల. భాగ్యం, బొమ్మల కష్ణవేణి, వలేటి రమ్య ఉన్నారు.



ఆటో బోల్తా - పలువురికి గాయాలు

ప్రజాశక్తి- సైదాపురం : అదుపు తప్పి ఆటో బోల్తా పడిన ఘటన సైదాపురం మండలం కలిచేడు వద్ద గురువారం ఉదయం జరిగింది. స్థానికుల కథనం మేరకు సైదాపురం మండలం అనంతమడుగు గ్రామం నుండి పొదలకూరు వైపు కూలీలతో వెళ్తున్న ఆటో ముందు టైరు పంచర్ అయ్యి అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న కాలువలో బోల్తా పడింది ఈ ప్రమాదంలో కూలీలకు స్వల్ప గాయాలు అయ్యాయి క్షతగాత్రులను స్థానికులు దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు.

టిడిపి మండల అధ్యక్షులుగా 'మాదాల'

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులుగా మాదాల లక్ష్మీనరసింహం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరుపల్లి మాల్యాద్రి సీనియర్ న్యాయవాది ప్రగడ శ్రీనివాసరావు నాయకులు ప్రగడ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అతిసార నివారణకు చర్యలు

నెల్లూరు : అతిసార వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి మీ పిల్లలను రక్షించుకోవాలని, వెంగళరావు నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ పుత్తూరు రీనా భారతి అన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఎన్బిటి కాలనీ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం, అతిసారవ్యాధి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ పి.రీనా భారతి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. హాస్పిటల్స్ కో.ఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ జయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, పి.హెచ్.పి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య ఉన్నారు.

వీధిలైట్ల నిర్వహణ అస్తవ్యస్తం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో వీధిలైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. అనేకచోట్ల వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రి సమయాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధిలైట్లు పట్టణంలోని పేటలో ఎలగని విషయాన్ని ప్రజలు గుర్తించి చెబితే తప్ప సమస్య పరిష్కారానికి మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదు. వీధిలైట్లు ఆన్ అండ్ ఆఫ్ నిర్వహించే సిబ్బంది లైట్లు ఎక్కడ వెలగడం లేదనే విషయాన్ని గమనించి వెంటనే రిపేర్లు చేయడం లేదు. కొన్ని పేటల్లో రోజులు తరబడి వీధిలైట్లు పూర్తిగా వెలగని పరిస్థితి ఏర్పడుతుంది. తమ సమస్య మున్సిపల్ సిబ్బంది దష్టికి తీసుకువెళ్తేనే పరిష్కారం అవుతుంది. పట్టణంలోని టిఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,కొవ్వు రోడ్డు ,ఉప్పు చెరువు ప్రాంతాలలో వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని ప్రజలు చెబుతున్నారు. టిఆర్ఆర్ కాలేజీ ప్రాంతంలో మహిళా విద్యార్థుల హాస్టల్ ఉంది. ఈ ప్రాంతంలో వీధిలైట్లు రాత్రి సమయాలలో వెలగకపోవడంతో విద్యార్థినీలు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం వీధిలైట్లు వెలగడం లేదనే సమస్య ఉంటూనే ఉంది. మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది వీధిలైట్ల నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కందుకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి ఎస్ఎ గౌస్ డిమాండ్ చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండల కేంద్రంలో గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల వ్యతిరేక ది నో త్సవం అత్యంత ఘనంగా జరిగింది. తోటపల్లిగూడూరు జూనియర్ కళాశాలలో, ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతి రేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోలీసులు అ వగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరేంద్రబాబు మాట్లాడారు. క ళాశాల ప్రిన్సిపాల్ వి.ఎస్. కష్ణ ప్రసాద్, అ ధ్యాపకులు ఎం. శ్రీనివాసులు, పి. శ్రీధర్, నిరంజన్, విజ య బాలాజీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినం సందర్భంగా గుడ్లూరులో సిఐ మంగారావు ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్లూరులో ర్యాలీ గురువారం నిర్వహించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సిఐ మంగారావు, ఎస్ఐ వెంకట్రావు మాట్లాడారు.

ప్రజాశక్తి-కందుకూరు : అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలో గురువారం నిషా ముక్త భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, డివిజనల్ పోలీస్ అధికారి వి. బాల సుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు కందుకూరు పోలీస్ స్టేషన్ నుండి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించాలన్న సంకల్పంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పోలీసు అధికారులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిఆర్‌ఆర్‌లో.. కందుకూరు రోజు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నషా విముక్తి దివస్ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ అధ్యక్షతన గురువారం జరిగినది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ లాంటి మహమ్మారి జోలికి పోకూడదన్నారు. మొదట ఇవి సరదాగా అలవాటు అయ్యి చివరకు వాటి బారిన పడి ఆరోగ్యాలు పాడై, జీవితం నాశనం అవుతుందని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ వాడకం ప్రమాదకరమని డ్రగ్స్ వినియోగదారులకు కఠినమైన చట్టాలు ఉన్నాయని,10 ఏళ్ల దాటి జైలు శిక్షలు ఉంటాయని విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె నరేష్ రాజా, ఫిజికల్ డైరెక్టర్ కె కరుణ రత్నకుమార్ ఉన్నారు.


గుడ్లూరులో..

బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే అనిల్ కుమార్‌ని కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ కమిటీ నాయకులు గురువారం కలిశారు. టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎం నరసింహ, యూనియన్ సెక్రటరీ ధన్యాసి మహేష్ బాబు, ట్రెజరర్ గౌడపేరు కోటేశ్వరరావు, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ ఏ గౌస్, సిఐటియు కమిటీ సభ్యులు మాలకొండయ్య, ఆర్ మాలాద్రి, ఎస్ కే బాజీ ,దానయ్య, జి సునీల్ ,ఎస్కే షాకీర్, డేవిడ్ ,తాటిపర్తి ఏసుదాస్ పాల్గొన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్కె గౌస్ కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ నియమ నిబంధనలు తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి ఆటోలు నడపవద్దని సూచించారు., క్రమశిక్షణతో ఆటోలు నడుపుకోవాలని సూచించారు.చాలా మంచి సూచనలు తెలియజేసిన వెహికల్ ఇన్స్పెక్టర్‌కి కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ధన్యవాదాలు తెలిపింది.



ఎంఎల్‌సి 'పర్వతరెడ్డి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :

వైసిపి నగర నియోజకవర్గ కార్యాలయంలో గురువారం వైసిపి సిటీ ఇన్‌ఛార్జి ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా స్థానిక చిల్డ్రన్స్ పార్క్ వద్ద గల సాయిబాబా మందిరంలో చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సిటీ కార్యాలయంలో ఆయన సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారి నడుమ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చీదెళ్ల కిషన్ ఆధ్వర్యంలో..

నెల్లూరు కార్పొరేషన్ : ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ళ కిషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ వేలూరు మహేష్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. నెల్లూరు రాయజీ వీధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. 216 టెంకాయలు కొట్టారు. ప్రజా సేవకులు, నిరంతర శ్రామికులు నెల్లూరు వైఎస్ఆర్సిపి పార్టీని ముందుండి నడిపిస్తున్న తమ ప్రియతమ నేత చంద్రశేఖర్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహిం చాలని ఆయు రారోగ్య అష్టైశ్వర్యాలతో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.


జన్మదిన వేడుకల్లో చంద్రశేఖర్‌రెడ్డి

కార్పొరేటర్ నాగార్జున ఆధ్వర్యంలో ..

నెల్లూరు సిటీ 13వ డివిజన్ కార్పొరేటర్ వైఎస్ఆర్సిపి యువజన విభాగం నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లూరు వైఎస్ఆర్సిపి నగర ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు నడుమ జన్మదిన వేడుకలు నిర్వహించి తమ ప్రియతమ నేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

పేదల ఆరోగ్య విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపద్బాంధవుడని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు అందజేశారు. లింగసముద్రం మండలం విశ్వనా థపురం గ్రామానికి చెందిన చింతపల్లి శివకష్ణ కు 2,63,171రూపాయలు, కందుకూరు పట్టణం సింహాద్రి నగర్ కు తల్లపనేని నరసయ్య కు 40,898 రూపాయలు, కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన దివి కోటేశ్వరమ్మకు 25,000రూపాయలను ఉలవపాడు మండలం భీమవరం గ్రామానికి చెందిన దేవండ్ల వర్షిని 36568 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.


చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో పార్టీ కోసం శక్తివంచన లేకుండా కషి చేస్తామని మండల పార్టీ నూతన అధ్యక్షులు చెప్పారు.కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులను ఎన్నుకునాన్రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు,కందుకూరు నియోజకవర్గం పరిశీలకులు కే కుసుమ కుమారి, రాష్ట్ర రైతు ఆర్గనైజేషన్ సెక్రటరీ రాచమల్ల శ్రీనివాసులురెడ్డి పామూరు మండలం మోపాడు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చుంచు కొండయ్య పాల్గొన్నారు.ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారందరికీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ పరిశీలకులు కే కుసుమ కుమారి,రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, పామూరు మండలం మోపాడు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చుంచు కొండయ్య శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు మండలాల గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి - లింగసముద్రం

సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు, గొర్రెలు మేకలు యజమానులు అప్రమత్తంగా ఉండాలని వలేటివారిపాలెం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఈ.చెన్నకేశవులు చెప్పారు. గురువారం మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల పశువైద్యశాలలో నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు వెంటనే వాటిని గుర్తించి తగిన చికిత్స అందించినప్పుడే నివారణ జరుగుతుం దన్నారు.ఈ ప్రాంతంలో గొర్రెలు,మేకలు అదేవిధంగా పశువులు కూడా ఎక్కువగా ఉన్నందున వెంటనే వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పశుపోషకులకు దానా అందజేశారు. గొర్రెలకు మందును పెట్టారు.మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పూరిమిట్ల గురునాథం,గాలంకీ ప్రసాద్,పశు వైద్య సిబ్బంది చౌడయ్య,వినోద్ కుమార్, పశుపోషకులు, పాల్గొన్నారు.



నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : సీజనల్ వ్యాధుల పట్ల పశు పోషకులు సన్న జీవాల పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ ఎడి ఎంతోటి చెన్నకేశవులు తెలిపార. వలేటివారిపాలెం మండలంలో గురువారం నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ టిడిపి నాయకులు వలేటి మధుసూదన్ రావు వలేటి నరసింహం కాకుమాని మాల్యాద్రి కాకుమాని ఆంజనేయులు ఉన్నారు.

యువతకు సువర్ణవకాశం ఎంఎల్ఏ కాకర్ల

ప్రజాశక్తి-ఉదయగిరి :నిరుద్యోగ యువతీ యువకులకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ సువర్ణ అవకాశాన్ని కల్పించారు. ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం 9గంటల నుండి వింజమూరు లోని బొమ్మరాజు చెరువు టిడిపి ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలు కంపెనీల వారి మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఆసక్తి కలిగిన యువకులు వెబ్ సైటులో పేర్లను రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా నియోజకవర్గంలోని కూటమి నేతలు యువతీ యువకులకు అవగాహన కల్పించారు.

బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట:కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిగా ఎస్, రామకష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా నిడుగుర్తి వాకాడు మండల నుండి బోగోలు మండలం కోవూరు పల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ వైద్యశాలలు పనిచేస్తున్నాయి, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కషి చేస్తామని తెలిపారు. అనంతరం కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాపారావు తదితరులున్నారు.



అంగన్‌వాడీ సెక్టార్ మహాసభ

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలం డిసిపల్లి లో అంగన్‌వాడీ సెక్టార్ మహాసభ సిఐటియు, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య ఐద్వా మహిళా సంఘం నాయకురాలు శ్యామలమ్మ పాల్గొని మాట్లాడుతూ సిఐటియు పోరాటం వలన అనేక సమస్యలు పరిష్కారం చేసుకోగలిగామన్నారు.మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడిలుగా మార్చుకోగలిగామని పేర్కొన్నారు. అంగన్వాడీ లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీలకు ట్యాబ్ లు, పిల్లలకు మంచి పౌష్టికాహారం,సన్న బియ్యం ఇవ్వాలని కోరారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలుగా వై వసుంధర,అధ్యక్షులు బి .సుజాత,కార్యదర్శిగా ఏం అరుణ,రెండవ లీడర్ వై,సుజాత,మూడవ లీడర్.శ్రీలత,మినీఅంగన్వాడీ లో,ఎన్ శాంతి,హెల్పర్లలో వై .అనంత కుమారి లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు .అనంతరం సూపర్ వైజర్ నారాయణమ్మ సమక్షంలో అంగన్వాడి టీచర్ శాంతకుమారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపు కున్నారు.కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు గౌరవరం శ్యామలమ్మ, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మహ్మద్ రఫీకి నివాళులు

ప్రజాశక్తి-దగదర్తి:కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం దగదర్తి మండలం యలమంచిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,దగదర్తి మండలం ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు టీవీ రిపోర్టర్ మహమ్మద్ రఫీ భౌతికకాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు..కుటుంబ సభ్యులను పరామర్శించారు.



అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం కడనూతల గ్రామం మంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు కు ప్రపంచ బుక్ రికార్డ్ వారు అవార్డ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆసంస్థ ప్రెసిడెంట్ రిషీకుమార్ ఈమెయిల్ సందేశం పంపారు, ఈ సందర్భంగా డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో 3 దశాబ్దాల పాటు హెచ్, ఐ ,వి /ఎయిడ్స్ పేషెంట్లకు, అనాథలకు చేసిన సేవలు గుర్తించి ప్రపంచ బుక్ రికార్డ్ ఢిల్లీ వారు అవార్డ్ ప్రకటించినందుకు,ప్రపంచస్థాయి లో గుర్తింపు ప్రకటించినందుకు ప్రపంచ బుక్ రికార్డ్ సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకు పలువురు నాయకులు, అభిమానులు ఫోన్ల ద్వారా ఆయనకు అభినందనలు తెలిపారు.



విద్యార్థులకు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-దుత్తలూరు

:మండల కేంద్రమైన రెడ్ల దిన్నె పంచాయతీ బొటికర్లపాడు ఎంపీపీ ఎస్ పాఠశాలలో గడిచిన 8 సంవత్సరాలుగా విద్యార్థులకు మంచి క్రమశిక్షణ విద్యాబోధన అందించి నేడు బదిలీ అయిన ఉపాధ్యాయురాలు మక్బూల్ జాణ్ నీ గ్రామ సర్పంచ్ ఉండేలా నాగమ్మ ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలియజేశారు. నూతనంగా పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయురాలు విజయకు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్, పెన్లు, పెన్సిళ్లు, ఇతర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుభాన్ బి,దొంతి రెడ్డి సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మల్లిఖార్జున ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రవి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటికి నలుగురు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:

మండలంలోని దోబగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి. వినయ శ్రీ ఒంగోలులోని ట్రిబుల్ ఐటిలో సీటు సంపాదించింది. అదేవిధంగా కావలి ఎడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించి ముప్పురి. వర్షిత నూజివీడు నందు, చిరమణ హై స్కూల్ నుండి జి. సాయి సమద్విక ఇడుపులపాయలో ట్రిబుల్ ఐటిలో సీటు సంపాదించింది. ఆదర్శ పాఠశాలలో చదివిన జి. నిహారిక నూజివీడు నందు ట్రిబుల్ ఐటీ సీటు కైవసం చేసుకోవడం జరిగిందని, మండల విద్యా శాఖ అధికారులు జ్యోతి, సాయి ప్రసాద్ వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ నాయకులు సీటు సాధించినందుకు వర్షం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-కోవూరు:కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు సంబంధించిన ఇరువురు విద్యార్థినులు ఒంగోలులోని ట్రిబుల్ ఐటీ కళాశాలలో సీట్లుకు ఎంపికయ్యారు. ఈ పాఠశాలలో 10వ తరగతిలో 579 మార్కులు సాధించిన దాడి వేద నక్షత్ర.. 572 మార్కులు సాధించిన గోపిరెడ్డి పెంచల దిశలు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించారు.

సిమెంట్ బల్లలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట:

బోగోలు మండలం, కోవూరు పల్లి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హిందూపూర్ రామ్మోహన్ రెడ్డి వారి అన్న కొవ్వూరు పల్లి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కీర్తిశేషులు ఇందుకూరు ధనుంజయ రెడ్డి పేరుపై కోవూరుపల్లి గ్రామం, కోవూరు పల్లి హరిజనవాడ, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంనకు 10 సిమెంట్ బల్లలను గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరఫున అన్న ధనుంజయ రెడ్డి జ్ఞాపకార్థంగా సిమెంటు బల్లలను అందజేశామని, తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత నడుంబిగించాలి



కావలిలో



ఆత్మకూరులో

ప్రజాశక్తి-కావలి.

మాదకద్రవ్యాల రహిత కావలిగా తీర్చిదిద్దుదామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిపిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల (డ్రగ్స్) దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినో త్సవం సందర్భంగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుండి పెండెం సెంటర్ వరకు ప్రోహిబిషన్, ఎక్సైజ్, పోలీస్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేహాజరయ్యారు.విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేక నినాదాలు చేస్తూ, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి పెండెం వారి వీధి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులతో ప్రమాణం చేయించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గత వైసిపి ప్రభుత్వంలో కావలి నియోజకవర్గం లో గంజాయి వనం పెంచి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి సొమ్ము చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే గంజాయి నిర్మూలించామని కావలిని మాదకద్రవ్యాల రహిత కావలిగా నిర్మించుకునేందుకు యువత నడుము బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ సన్నీ వంశీ కృష్ణ, డిఎస్పీ శ్రీధర్, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిషేధిత దినోత్సవ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగానికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలంటూ సి ఐ వెంకట్రావు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు మార్కద్రవ్యాలు వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్నం రంగనాయకులు గుడి నుండి పంచాయతీ బస్టాండ్ వరకు ఎస్ ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో స్థానికులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు యువత చదువులపై ఉద్యోగాలపై దష్టి సాధించాలని మాదకద్రవ్యాలు మత్తు పానీయాలు వ్యసనాలకు బానిస కాకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అటవీ రెవెన్యూ ఐసిడిఎస్ సబ్ రిజిస్ట్రేషన్ విద్యా వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మత్తు పదార్థాలతో మనిషి జీవితం నాశనమవుతుందని, బంగారు భవిష్యత్తు కోల్పోతుందని ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పి కె వేణుగోపాల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా నివారణ దినోత్సవ సందర్భంగా డిఎస్పి ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు బ్యానర్లు ఫ్లెక్సీలను చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ బస్టాండ్ వద్ద ర్యాలీలో పాల్గొన్న అందరూ మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిఐ గంగాధర్, ఏఎస్ పేట, చేజర్ల ఎస్సైలు, ఎక్సైజ్ శాఖ సిఐ ఆత్మకూరు అర్బన్ వైద్యశాల వైద్యురాలు ఆస్మా, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల. చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం

మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ నుండి జాతీయ రహదారి వరకు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అంటూ నినాదాలు చేసి..మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రైవేట్ కళాశాల కరస్పాండెంట్ మదరబాషా ,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి, కలిగిరి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా కలిగిరి సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక రెవెన్యూ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు స్కూల్ విద్యార్థులతో పై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ వెంకట్ నారాయణ, ఎస్ఐ ఎం, ఉమాశంకర్, సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఐ ఏ సైదులు ఆధ్వర్యంలో సమీప ప్రదేశంలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి ఎఎస్‌పేటలోని నగారా ఖాన్ సెంటర్ వరకు, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మత్తు పదార్థాలను సేవించడం, అమ్మడం, సరఫరా చేయడం,నేరమని తెలియజేశారు.కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి–బుచ్చిరెడ్డిపాలెం

చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ యువత భవిష్యత్తు పట్లబాధ్యతగా ఉండాలని సిఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం డిగ్రీ కళాశాల నుండి వైఎస్ఆర్ విగ్రహం వరకు సిఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐ సంతోష్ రెడ్డిలు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ శ్రీని వాసులు రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లొంగకుండా భవిష్యత్తుపై బాధ్యతగా ఉండాలన్నారు.కార్యక్రమంలో కష్ణ చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిరంజీవి, విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి.: కావలి పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు, ప్రముఖ పాత్రికేయులు కీర్తిశేషులు ఓలేటి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం గా వారి కుటుంబ సభ్యులు, అన్న కుమారులు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థా పక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం చేయడంతో పాటు ప్లేట్లు పంపిణీ చేశారు.



ఓలేటి నాగేశ్వరరావుకు నివాళులు

ప్రజాశక్తి-కావలి:ఓలేటి నాగేశ్వరరావు ఉత్తర క్రియల సందర్భంగా గురువారం కావలి మనోహర రెడ్డి, నారాయణ కల్యాణమండపంలో అయన చిత్రపటానికి టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి, ఎం.ఎల్ సి బీద రవిచంద్ర నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ కీర్తిశేషులు నాగేశ్వరరావు 40 సం" జర్నలిజంలో నిజాయతీగా, నిర్భయంగా సేవలందించిన సీనియర్ పాత్రికేయులన్నారు.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసియున్న శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం హుండీ లెక్కించారు. గత సంవత్సరం కంటే రూ.1, 41,500 ఆదాయం వచ్చిందని ఇఒ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు కార్యక్ర మంలో ఆలయ ధర్మకర్త మండలి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

ఎస్‌బిఐ 70 వసంతాల వేడుకలు

ప్రజాశక్తి-కావలి.:స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 70 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తం గా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తు న్నట్లు ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ సిహెచ్ లోకనాదం తెలిపారు. గురువారం మెయిన్ బ్రాంచ్,లో రక్తదానం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కొన్నివేల యూనిట్ల రక్తం రెడ్ క్రాస్,కు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 45మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలోస్టాఫ్ యూనియన్ కార్యదర్శి కె శ్రీనివాసులు రెడ్డి, కోశాధికారి సి హెచ్ ప్రసన్న, సభ్యులు బి జీవన్, సెక్యూరిటీ అధికారి రహీమ్ బాషా, కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు:గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ప్రభుత్వం ద్వారా స్థలాలు పొందిన లబ్ధిదారులు పూర్తిస్థాయిలో సహకరించి గృహ నిర్మాణాలను మరింత వేగవంతం అయ్యేందుకు స హకరించాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నచివాలయ పరిధిలోని హౌసింగ్ ఏఈ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని లబ్ధిదారులు నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా నచివాలయ ఉద్యోగులకు సహకరించాలన్నారు.కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు కృషిచేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సర్వసభ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ రానున్న నేపథ్యంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది తగు చొరవ తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నూతన కమిటీ ఏర్పాటైన దృశ్యం

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి:మండలంలోని గన్నేపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల ఇన్‌ఛార్జి బెజవాడ బాల గురవయ్య మాదిగ, కో ఇన్చార్జీ నపెర్ల మరియదాస్ మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల కమిటీలను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంద వెంకటేశ్వరరావు మాదిగ, పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొని వారు మాట్లాడారు.

దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి-కలిగిరి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు గురువారం కలిగి రమ్మ తిరునాలను దృష్టిలో పెట్టుకొని 20 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం కమిటీకి వై విరాళం అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-దుత్తలూరు:తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు.దుత్తలూరు మండలం, దుత్తలూరు పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త సయ్యద్ అలీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ విషయాన్ని బొల్లినేని వెంకట రామారావుకి తెలియజేశారు.ఈ విషయంలో వెంటనే స్పందించిన బొల్లినేని వెంకట రామారావు, మతుడి తండ్రి సయ్యద్ బాషా కి తన ప్రతినిధుల ద్వారా రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు. మరోసారి మానవత్వం చాటుకున్న సర్పంచ్ ఉండేలా నాగమ్మ ,కుమారుడు ఉండేలా గురవారెడ్డి.

అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - ఉదయగిరి:గండిపాళెం రెసిడెన్షియల్ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ పుష్పరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి రూరల్, గండిపాళెం లోని ఆంధ్రప్రదేశ్ రెసిడె న్షియల్ బాలుర పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ పి జి టి ,ఇంగ్లీష్ టి జి టి , జీవశాస్త్రం పిజిటి, పి ఈ టి. సిబ్బంది కావాల్సి ఉందని తెలిపారు. 2025 డి ఎస్ సి నియమ నిబంధనలు ప్రకారం ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 03 -07-2025 వ తేది లోపు తమ వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారం, అర్హతలు గల జెరాక్స్ పత్రలను పాఠశాలలో సమర్పించాలని కోరారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు ఆధారంగా ఎంపిక జరుగుతుందని ప్రిన్సిపల్ పుష్పరాజ్ తెలిపారు.

టిడిపి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి వచ్చిన అబ్జర్వర్ జాఫర్ షరీఫ్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలు వార్డులకు తన అధ్యక్షుల నియామకాన్ని చేపట్టారు. 1వ వార్డు నూతన అధ్యక్షుడిగా కోయి నరేష్, 2వ వార్డు అధ్యక్షునిగా శివకోటారెడ్డి, 6వ వార్డు నూతన అధ్యక్షునిగా దోర్నాదుల సురేష్ బాబు, 12వ వార్డు నూతన అధ్యక్షురాలిగా నాగభూషణమ్మ, 13వ వార్డు అధ్యక్షునిగా బొగ్గవరపు శ్రీకాంత్ నారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి, నెల్లూరు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర నాయుడు, సీనియర్ నాయకులు గుండాల బుజ్జి రెడ్డి, ఆత్మకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, యూనిట్ ఇంచార్జ్ సాగర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సహృదింతు దాసుక్కుఉన్న దృశ్యం

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలం లో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు ఎల్‌వి ప్రధాన కార్యదర్శి వి.వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అన్ని పాఠశాలలో ఒకేరోజు విజయవంతం గా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని పాఠశాలలో పని చేయుచున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు యుటిఎఫ్ సభ్యులుగా చేరి తమ అభిమానాన్ని చాటారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మండల స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయిలో యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు.. ఈ మెగా క్యాంపెయిన్ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు ఆర్ నాగార్జున, హరిశ్చంద్ర ప్రసాద్, ఎస్.కె కరిముల్లా, జి హజరత్,, మండల కార్యవర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, జీవి. సత్యనారాయణ,డి మనోహర్, కే. గాంధీ,అబ్దుల్ రవుఫ్, ఎల్ వి చలపతి, ఇ.రాజేంద్ర పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న దృశ్యం

టిడిపి నాయకుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఇటీవల కుటుంబసభ్యులను కోల్పోయిన పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలను టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీ కన్నబాబు గురువారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆత్మకూరు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు మాదాల మస్తాన్ నాయుడు నివాసానికి వెళ్లి ఆయన కుమారుడు మాదాల హరీష్, కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

మాల్యాద్రికి పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట :బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుంకే మాల్యాద్రి ఇటీవల అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొంది కావలి పట్టణం రామ్మూర్తిపేట లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు మరి నివాసానికి వెళ్లి పరామర్శించారు.